02 page 6_02 page 6.qxd 03-10-2026 PM 11:32 Page 1



# ఎస్‌ఎంసీ ఎన్నికపై.. వివాదం..

**– మరోసారి వాయిదా పడ్డ ఎస్ఎంసిసి చైర్మన్ ఎని న్నిక..**

**కోసిగి, అక్టోబరు 3, ప్రభాతవార్త :** కోసిగి మండలంలోని చిన్నభూంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు, ప్రాథమిక పాఠశాలలో జరగాల్సిన పాఠశాల యాజమాన్య కమిటి (ఎస్ఎంసి) ఎన్నిక వివాదం కారణంగా మరోసారి వాయిదా పడింది..గత సెప్టెంబరు 29వ తేదిన జరిగిన ఎస్ఎంసిచైర్మన్ ఎన్నిక ఈ పాఠశాలల్లో ఇరు వర్గాల మధ్య పోటీ జరగడంతో పాటు కొంతసేపు వాదోపవాదాలు జరగడంతో అప్పడుఈ పాఠశాలల ఎన్నికలను అక్టోబరు 3వ తేదికి వాయిదా వేసారు.. కాగా శనివారం ఉదయం నుండే చిన్నభూంపల్లిలో తిక్కారెడ్డి వర్గీయులు, రాఘవేంద్రరెడ్డి వర్గీయుల మధ్య సయోధ్య కుదరలేదు..అయితే తెలుగుదేశం పార్టీలోని ఒక వర్గం ఏకపక్షంగా నిర్వహిస్తున్నారంటూ అభ్యంతరం వ్యక్తం చేసారు.. ఎని న్నికల్లో ప్రక్రియలో తమకు న్యాయం జరగడం లేదని ఆరోపిస్తూ తిక్కారెడ్డి వర్గం ఆందోళనకు దిగారు.. దీంతో గ్రామంలో ఇరు వర్గాల మధ్య జరిగిన వివాదం కొంతసేపు ఉద్రిక్తతపరిస్థితి నెలకుంది.. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు పాఠశాలకుచేరుకుని పరిస్థితిని సమీక్షించారు ..ఎన్నికల నిర్వహణకు సంబందించిన అంశాలపై ఇరు వర్గాలతో చర్చించారు..అయితే ఎన్నికల ప్రక్రియ న్యాయబద్ధంగాజరగడం లేదనితెలిపింది..ఇక తిక్కారెడ్డి వర్గీయులైన మాధవరం




నరసింహులు, రాఘవేంద్రరెడ్డి వర్గీయులైన హనుమంతు, లక్ష్మన్నలుఈ ఎని న్నికల్లో పాల్గొని తమకే కావాలంటూ ఒక వర్గం..లేదు మాకే కావాలంటూ మరో వర్గం డిమాండ్ చేయడం జరిగింది..ఇకఈ ఎన్నికల్లపోటీ జరగాలని లేకపోతే తమవర్గానికే ఏకగ్రీవంచేయాలని పట్టుపట్టాయి ..దీంతో మధ్యాహ్నం ఒంటిగంట వరకుఎని న్నికలు జరగలేదు..కాగా విషయం తెలుసుకున్నఎస్ఐ రమేష్‌రెడ్డి చిన్నభూంపల్లి చేరుకుని ఇరు వర్గాలకు కౌన్సి లింగ్ ఇచ్చారు..అయినా ఇరు వర్గాలు ససేమిరా అన్నారు.. దీనికి తోడు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల ఆవరణంలోకే రాలేక పోయారు..దీంతో కోరం లేకపోయింది.. ఈ నేపథ్యంలో అందరిసమక్షంలో ఎన్నికలు నిర్వహించేపరిస్థితి లేకపోవడంతోఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయుళ్లు ఎని న్నికలను మరోసారి వాయిదా వేస్తున న్నట్లు ప్రకటించారు.. ఎస్ఎంసి ఎన్నికలను పారదర్శకంగా,నిబంధనల ప్రకారం నిర్వహిం చాలని ఆయా వర్గాలు కోరుతునా న్నరు.. తదుపరి ఎన్నికల తేదినిజిల ్లఅధికారులు ప్రకటించాల్సి ఉంది..

## పేరుకే స్పెషల్.. అన్ని కొరతలే..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహారించడంతో పాఠశాలలను పట్టించుకునే నాధుడే లేడా అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్న పాఠశాల రూపురేఖలు మారలేదని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఎన్నో పాఠశాలలను మార్చుతున్నారే కాని మా ప్రత్యేక పాఠశాలపై ఎందుకు దృష్టి పెట్టడంలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమో అధికారుల నిర్లక్ష్యమో తెలియదు కాని మా పాఠశాలలో విద్యార్తులకు అన్ని కొరతలే ఉన్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సంభంధిత అధికారుల పర్యవేక్షించక పోవడంతోనే అవసరమైన సౌకర్యాలు తీరక పోవడంమేకాక పాఠశాలలో విద్యారు ్థకు విద్యను బోధించే ఉపాధ్యాయులు ఎవరి ఇష్టానికి వారు ఎప్పుడు బడికి వస్తారో ఎప్పుడు వెళుతారో తెలియని దుస్థితిలో పాఠశాల నడుస్తుందని తెలిపారు. శనివారం పాఠశాలలో 67 మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అనంతరం అయిదుగు ఉపాధ్యాయులకు గాను ఒక్కరే పాఠశాలలో ఉన్నారు. ఏ ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాలలో లేక పోవడంతో ఒకే తరగతిలోనే విద్యార్థులందరు నేలపై కేర్చోవడం చూచి పాఠశాల స్థితిగతులను ఇట్టే పసిగట్టవచ్చు. ఇప్పటికైనా సంభంధిత అధికారులు స్పంధించి పాఠశాల సమస్యలపై దృష్టిసారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

**:కీ.శే. గుద్దేటి పద్మావతి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల విరాళం**



**బనగానపల్లె, అక్టోబర్ 3 ప్రభాత వార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి కోవెలకుంట్లకు చెందిన గుద్దేటి వెంకట సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,00,116 విరాళాన్ని అందజేశారు. నంద్యాల జిల్లా కోవెలకుంట్లకు చెందిన కీ.శే. శ్రీమతి గుద్దేటి పద్మావతి జ్ఞాపకార్థం ఆమె భర్త గుద్దేటి వెంకట సుబ్బారెడ్డి, కుటుంబ సభ్యులు ఈ విరాళాన్ని అందించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాల కోసం అందించిన రూ.1,00,116 నగదును ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన గుద్దేటి వెంకట సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ సంప్రదాయాల ప్రకారం సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనాలు అందించారు.

## రామళ్లకోటలో ఉచిత వైద్య శిబిరం

**వెల్దుర్తి, అక్టోబర్3, ప్రభాతవార్త :**



మండలంలోని రామళ్లకోట గ్రామంలో శనివారం పత్తికొండ ఎమ్మెల్యే కే శ్యాంబాబు ఆధ్వర్యంలో కర్నూలు అమీలియా హాస్పిటల్ వారి సౌజన్యంతో గ్రామ టిడిపి నాయకులు రామకృష్ణఆచారి అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 200 మందికి పైగా గ్రామస్తులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అన్ని రకాల జబ్బులకు సంబంధించి వైద్యుల బృందం వైద్య పరీక్షలు నిర్వహించి తగు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు బేతం కృష్ణుడు, గ్రామ టిడిపి నాయకులు రామకృష్ణ ఆచారి తదితరులు పాల్గొన్నారు

## తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే చిరుధాన్యాలు తీసుకోవాలి

**: సీడీపీఓ లూక్ రామళ్లకోట సెక్టార్లో పోషణ మహోత్సవం..**




**వెల్దుర్తి, అక్టోబర్3,ప్రభాతవార్త :** వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని రామళ్లకోట సెక్టార్ లో ఉన్న కృష్ణాపురం,కలుగొట్ల గ్రామాల్లో శనివారం 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా అలాగే అంగన్వాడి ఉత్సవ్ సేవా సంకల్పం అభియాన్ భాగంగా సిడిపిఓ లూక్, సూపర్వైజర్ శ్రీదేవి , బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, ఆశ కార్యకర్త, ఎలిమెంటరీ స్కూల్ టీచరు అంగన్వాడి కమిటీ తల్లులు,గర్భవతులు బాలింతలు ప్రీస్కూల్ పిల్లల తల్లులు హాజరయ్యారు. సిడిపిఓ.లూక్ మాట్లాడుతూ అంగన్వాడి ఉత్సవం అలాగే పోషణ మాసంలో ప్రాముఖ్యత ప్రధానంగా ఏడు అంశాల గురించి మాట్లాడడం, చర్చించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాల్లో ఈరోజు కార్యక్రమం, గర్భవతులకు బాలింతలకు ఏడు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఎటువంటి పోషణ అందజేస్తున్నామన్నారు. సిహెచ్ఓ గ్లోరీ,హెల్త్ అసిస్టెంట్ నాగమణిలు ఆరోగ్య సూత్రాల గురించి తెలియజేశారు. అంగన్వాడీ టీచర్లు జోష్న, వెంకటేశ్వరమ్మ, హెల్పర్లు మద్దమ్మా, పుల్లమ్మలకు, వారు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది.ఆశా వర్కర్స్, సుశీల, వెంకటలక్ష్మి పిల్లలు వ్యాధి నిరోధక టీకాల గురించి వివరించారు. అదేవిధంగా వెల్దుర్తి పట్టణంలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో పోషణ మహోత్సవం అంగన్వాడీ టీచర్లతో కలిసి నిర్వహించారు.

## వెల్దుర్తి బీసీ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారాణికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు..



**వెల్దుర్తి, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా వెల్దుర్తి బీసీ బాలికల వసతిగృహ సంక్షేమ అధికారిణి గిరిజాదేవికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు దక్కింది. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో కర్నూలు జిల్లాకలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, పాణ్యం శాసనసభ్యులు శ్రీమతి గౌరు చరితరెడ్డి పాల్గొని వసతిగృహా సంక్షేమఅధికారిణి గిరిజాదేవికి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా గిరిజాదేవి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా వుందని వసతి గృహం,స్వచ్ఛత అభివృద్ధి కోసం అధికారులు, నేతల సహకారంతో మరింత కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ అవార్డు రావడం పట్ల ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు

## మున్సిపల్ చైర్మన్ పదవి తొగట వీర క్షత్రియులకు అవకాశం ఇవ్వాలి



**నందికొట్కూరు, అక్టోబర్ 3,ప్రభాతవార్త:** పట్టణంలో అత్యధికంగా దాదాపు 700 కుటుంబాలు కలిగిన తొగట వీరక్షత్రియ కులస్తులకు మున్సి పల్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని భారత తొగట వీరక్షత్రియ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చట్టా మురళీ, శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వీరణాల ప్రసాద్ తెలిపారు. శనివారం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతు నందికొట్కూరు మున్సి పల్ చైర్మన్ పదవి బీసీ లకు రిజర్వేషన్ అయితే అవకాశం ఇవ్వాలన్నారు. రిజర్వేషన్ వెలువడిన వెంటనే కుల పెద్దలు, కులభంధువులతో సమావేశం నిర్వహించి ప్రధాన పార్టీల నాయకులను కలుస్తామని వారు తెలిపారు.

## తెదేపా హయాంలోనే గ్రామ అభివృద్ధి

**వెల్దుర్తి,అక్టోబర్3, ప్రభాతవార్త :**

కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుంటుపల్లి గ్రామంలో డ్రైనేజీ క్లీనింగ్ పనులు మరియు నూతన పాఠశాల భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది.గతంలో 2019 నుండి 2024 వరకు 5 సంవత్సరాల పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పత్తికొండ నియోజకవర్గ అప్పటి ఎమ్మెల్యే హయాంలో గుంటుపల్లి గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని ఆరోపణలు చేశారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాల 6 నెలలు అయిందని ఆయన అన్నారు. ఆ కాలంలోనే పత్తికొండ నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే కె.ఇ. శ్యామ్ బాబు ఆదేశాల మేరకు గుంటుపల్లి గ్రామంలో స్ట్రీట్ కాలనీ, మెయిన్ రోడ్, గుడి మరియు స్కూల్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, పారిశుద్ధ్య పనులతో పాటు నూతన పాఠశాల భవనంలో ప్లాస్టిక్ వర్క్, ఎలక్ట్రికల్ వర్క్ మరియు కార్పెంటర్ వర్క్ పనులు కూడా చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమాలన్నీ గుంటుపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈదుల వెంకటరాముడు ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.

## రాష్ట్రస్థాయి చాణక్య బిజినెస్ అస్టిట్యూడ్ టెస్ట్‌లో సత్తా చాటిన శాంతినికేతన్ విద్యార్థులు



**నంద్యాల మున్సిపాల్టి,అక్టోబర్ 3,ప్రభాతవార్త:** ఇటీవల నిర్వహించిన ఆచార్య చాణక్య బిజినెస్ అస్టిట్యూడ్ టెస్ట్ ఒలింపియాడ్ పరీక్షలో శ్రీ శాంతినికేతన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులను కైవసం చేసుకున్నారు. 9వ తరగతి విద్యార్థి జె.సి.సంతోష్ రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంక్, 8వ తరగతి విద్యార్థి ఎన్.కార్తీక్ రాష్ట్రస్థాయిలో తృతీయర్యాంక్ సాధించి పాఠశాల కీర్తిని ఇనుమడింప జేశారని పాఠశాల చైర్మన్ సుధాకర్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను మెడల్స్, మొమెంటోలు సర్టిఫికెట్లతో ఘనంగా సత్కారించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల కృషి తోనే ఈ విజయం సాధ్యమైందన్నారు.

## సిరివెళ్ల సి.ఐ.ప్రవీణ్‌కుమారెడ్డిని కలిసిన నాయకులు

**రుద్రవరం,అక్టోబర్ 3,ప్రభాతవార్త:**



సిరివెళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా భాధ్యతలు తీసుకున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని రుద్రవరం మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం మండల టిడిపి నాయకులు, యాదవ సంఘం అధ్యక్షులు బండారు బాలరాజు యాదవ్, మాజీ ఎంపిటిసి వెంకటసుబ్బయ్య, సిరివెళ్ళ సర్కిల్ కార్యాలయంలో సి.ఐ.ని కలిసి శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు శాంతి భద్రతల సంరక్షణలో తమ వంతు పోలీసు శాఖకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## పలు కాలనీలలో మున్సిపల్ కమీషనర్ తనిఖీలు

**నంద్యాల మున్సిపాల్టి,అక్టోబర్ 3,ప్రభాతవార్త:**



పట్టణంలోని సాయిబాబా నగర్, లలితానగర్, నౌమాన్ నగర్ కాలనీలలో మున్సి పల్ కమీషనర్ బండి శేషన్న శనివారం అకస్మిక తనిఖీలు చేశారు. ఈ సంధర్భంగా ఆయన పార్కులో ఏర్పాటు చేసిన ఎక్స్ రసైజ్ చేసే యంత్రాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణ, రోడ్లు, డ్రైనేజీ తాగునీటి సమస్యలపై స్తానికులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పరిష్కారించాలని సిబ్బందికి ఆదేశాలు జారరీ చేశారు. పార్కులో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐబీపీఎల్ సెటిల్ టోర్నమెంట్ ప్రారంభించిన పంచాయతీరాజ్ ఏఈ నారాయణ



**డోన్ అక్టోబర్ 3 ప్రభాతవార్త :** డోన్ పట్టణంలోని బుగ్గన శేషారెడ్డి ఇండోర్ స్టేడియం నందు శనివారము క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐబిపిఎల్ సెటిల్ టోర్నమెంటును పంచాయతీరాజ్ ఏఈ నారాయణ పారిశ్రామికవేత్త అర్జున్ రెడ్డి లోకేశ్వర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ పట్టణంలో దాదాపు 100 మంది సెటిల్ క్రీడాకారులు ఉన్నందువల్ల క్రీడలలో నైపుణ్యం కనపరిచే వ్యక్తులను గుర్తించడానికి ప్రారంభించడమైనదని పేర్కొన్నారు అదేవిధంగా టోర్నమెంట్ నిర్వహిస్తున్న నందు వలన క్రీడాకారులు చాలా ఉత్సా హంతో పాల్గొంటున్నారు అదేవిధంగా దాదాపు ఆరు ఫ్రాంచీజె జులు పాల్గొని దాదాపు 60 మందితో పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వెంకట్రావు వంటల కృష్ణ శబరీష్ రామకృష్ణ పోలీసులు రషీద్ సురేష్ సురేంద్ర లక్ష్మణ్ మధు మరియు భాష అబ్దుల్ శివ మల్లి జానకిరామ్ విక్రమ్ జహీర్ మదన్ అనిల్ బోరుగడ్డ అనిల్ బిల్లా చరణ్ మనోజ్ పవన్ తదితరులు పాల్గొన్నారు

## ఉమామహేశ్వర స్వామి ఆలయానికి విరాళం

**: రాయచూరుకు చెందిన కడియాల శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల విరాళం**



**బనగానపల్లె, అక్టోబర్ 3 ప్రభాత వార్త :** మండలంలోని యాగంటి ఎర్రమల కొండల్లో కొలువుదీరిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కర్ణాటక రాష్ట్రం రాయచూరుకు చెందిన కడియాల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు రూ.10,116 విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ ఈఓ పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి మోలీశ్వరరెడ్డికి కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాతల కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, దేవేంద్ర శర్మ, రాఘవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, లోకనాథ్ శర్మతో పాటు ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిఓ 98ప్రకారం ఉద్యోగఅకాశలు కల్పించాలనీ ఎంపి శబరికి వినతి



**పగిడ్యాల, అక్టోబరు 3,ప్రభాతవార్త :** శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగులకు జిఓ 98ప్రకారం ఉద్యోగఅవకాశాలు కల్పించాలనీ శనివారం పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగులు వినతిపత్రం సమర్పించారు. 190రోజులుగా రిలేనిరాహారదీక్షలు చేపడుతున్నామనీ తెలిపారు. అమె సానుకూలంగా స్పందించి సిఎం నారా చంద్రబాబు దృష్టికితీసుకెళ్తాననీతెలిపారు. సిఈ కార్యాలయం నుండి 205 లస్కర్ పోస్టులు భర్తీచేయడంవల్ల ప్రభుత్వానికి అర్థిభారం ఏమిపడదనీ నివేదిక పంపారనీ,ఆసంఘం నాయకులు జయన్న నిరుద్యోగులు ఎంపి దృష్టికితెచ్చారు. సిఎంతో మాట్లాడుతాను మీవిషయం గురించి అని ఎంపి శబరి తెలిపారు.

## ఉర్దూ బాషోపాధ్యాయుడికి సన్మానం.



**ఆదోని అక్టోబర్ 3 ప్రభాతవార్త.**

ఆంధ్ర ప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య ఆదోని శాఖ ఆధ్వర్యంలో అండర్ పేట ఉర్దూ బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాల లో పని చేస్తున్న ఉర్దూ భాష పాఠశాల సహాయకులు టి జె నూర్ ఉల్ హక్ ని ఘనంగా సన్మానించారు. ఖ్వామీ ఉర్దూ కర్మచారీ సంఘ్, న్యూ ఢిల్లీ సంస్థ వారు నేషనల్ లాంగ్వేజ్ అవార్డు ను, బంగారు పతకం, అవార్డు గ్రహీత టి జె నూర్ ఉల్ హక్ మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందనీ, తద్వారా ఉర్దూ భాష అభివృద్ధికి మరింత కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలీం సిద్ధిఖీ మాట్లాడుతూ అవార్డు గ్రహీత అయిన టి జె నూర్ ఉల్ హక్ ఉర్దూ భాష అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య ఆదోని శాఖ నాయకత్వం సురేష్ కుమార్, జంగం బసవరాజు, కోటన్న, బడుగు బసవరాజు ,ప్రతాప రెడ్డి, గుర్రప్ప, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## వి.ఆర్.ఏ.ల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని వినతి పత్రం



**నందికొట్కూరు,అక్టోబర్ 3,ప్రభాతవార్త:**

గత 18 రోజులుగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని సమ్మె చేస్తున్నామని ప్రభుత్వం నుండి ఎలాంటి స్పంధన లేదని మీరు వెంటనే జోక్యం చేసుకొని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరికి విఆర్ఏ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. విఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలి, వన్ టైం సెటిల్మెంట్ ద్వారా విఆర్ఏలకు విఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని , నామినీలకు విఆర్ఎల్‌గా నియమించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలి, 402 జీవోను సడలించాలని వంటి సమస్యలను ఎం.పికి వివరించారు. దీనిపై ఎం.పి. సానుకూలంగా స్పంధిస్తూ ప్రభుత్వం దృష్టికి తప్పక తీసుకెళుతానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జె.మహేష్, రమణ, రంగస్వామి, ముత్తుజావలి, శంకర్‌నాయుడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వంకలో ఇరుక్కున్న విద్యార్థుల ఆటో.. త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



**తుగ్గలి, అక్టోబర్ 3,ప్రభాతవార్త:** మండలంలోని రాంపురం కొట్టాల నుంచి పెరవలి పాఠశాలకు వెళుతున్న విద్యార్థుల ఆటో రిజర్వాయర్ వంక వద్ద నీటి ప్రవాహంలో ఇరుక్కుపోయి పెద్ద ప్రమాదమే తప్పిందని స్తానికులు వాపోయారు. పక్కనే పెద్ద బావి..కింద ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు..మధ్యలో విద్యార్థుల ప్రాణాలు..క్షణాల్లో పరిస్థితి భయానకంగా మారిందన్నారు. ఆటో ఒక్కసారిగా ముందుకు కదలక పోవడంతో విద్యార్థులు భయంతో అరుపులు కేకలు పెట్టడంతో డ్రైవర్ చాకచక్యంతో వ్యవహారించి విద్యార్థులను నీటిలోనే దించి ప్రమాదం నుంచి బయటపడేలా చేశాడని స్తానికులు తెలిపారు. నీళ్ళలో ఇరుక్కు పోయిన ఆటోను బయటికి తీయడానికి చివరికి విద్యార్థులే నీళ్ళలోకి దిగి నెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్తానికులు వాపోయారు. రోడ్డు దుస్థితిపై ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పాలకుల చెవులకు మాత్రం గ్రామస్తుల గోడు వినిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వస్తారు..చూస్తారు..వెళ్తారు సమస్య మాత్రం అక్కడే అంటూ స్తానికులు తెలిపారు. ప్రమాదం జరిగే వరకు పరిశీలనలేనా..ప్రాణాలు పోయాకే పనులా అంటూ అధికారులను నిలదీస్తున్నారు. ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ రహదారి దుస్థితికి ఇకనైనా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇక ప్రమాదాల కోసం ఎదురుచూడకుండా పాలకులు, అధికారులు కళ్లు తెరచి సురక్షిత రహదారి నిర్మాణానికి తక్షణమే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## పండుగ వాతావరణంలో అంగన్వాడీ మహోత్సవం



**నందికొట్కూరు,అక్టోబర్ 3,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో పండుగ వాతావరణంలో అంగన్వాడీల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ 25 సంవత్సరాల ప్రజా సేవ సంధర్భంగా గత నెల 25 నుండి ఈ నెల 7వ తేదీ వరకు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పావని ఆధ్వర్యంలో గర్భిణీలకు, తల్లులకు పోషకాహారంపై మన ఆరోగ్యం మన చేతిలో ఉందని అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా సొసైటి చైర్మన్ మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, మాజీ సర్పంచ్ ఖలీలుల్లాబేగ్, మాజీ ఎంపిటిసి ఖాజా మోహిద్దీన్, పంచాయితీ కార్యదర్శి షఫీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అంధిస్తున్న పోషకాహారం తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తల సేవలను గుర్తించి నాయకులు వారిని శాలువలతో పూలమాలలతో ఘనంగా సత్కారించారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో సైన్స్‌ఫెయిర్, ఎగ్జిబిషన్



**నందికొట్కూరు,అక్టోబర్ 3,ప్రభాతవార్త:**

పట్టణంలోని బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో సైన్స్ ఫెయిర్ మరియు ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమాన్ని శ్లోకా స్కూల్ ప్రిన్సిపాల్ కవితా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా డాక్టర్.జె.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి, కళాశాల చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, కరస్పాండెంట్ వి.ఎం.సత్యనారాయణ, డైరెక్టర్లు రమేష్‌రెడ్డి, సరళాదేవి, ప్రిన్సిపాల్ మన్సూర్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు ప్రతి ప్రాజెక్టు వద్దకు వెళ్లి విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు గురించి అడిగి తెలుసుకున్నారు. మైక్రో బయాలజీ మరియు మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ విద్యార్థులు ప్రదర్శించిన అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నైపుణ్యతను అభినంధించారు. ఇకపై విద్యార్థులలో ప్రతిభను గుర్తించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనంది జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజ్ఞాన్ జూనియర్ కాలేజీ, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

03 page 6_03 page 6.qxd 03-10-2026 PM 11:36 Page 1



# కబడ్డీ విజేతలకు బహుమతులను అందజేస్తున్న - జిల్లా ఉపాధ్యక్షుడు బాస్కర్ల చంద్రశేఖర్

**గోనెగండ్ల, అక్టోబరు, 3, ప్రభాతవార్త :** క్రీడలను ప్రోత్సహించడం ద్వార యువతలో క్రీడా స్ఫూర్తి, ఆరోగ్యకరమైన పోటీతత్వం పెంపొందుతుందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో శ్రీశ్రీ చింతలాముని నల్లారెడ్డి స్వామి వారి దశమి ఉత్సవం సందర్భంగా దివంగత నేత మంత్రి బీవీ మోహన్‌రెడ్డి స్మారకార్థం జరిగిన రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు మూడు రోజుల ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు శనివారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్ బహుమతులు ప్రధాన చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 36 టీమ్‌లు పోటీలలో పాల్గొన్నాయి. గెలుపొందిన మొదటి విజేత స్కైవలనాడు జట్టుకు బహుమతిగా రూ. 50వేలు, రెండవ బహుమతిగా రూ. 40వేలను తెలంగాణ రాష్ట్రంకు చెందిన



ములువూల జట్టుకు, మూడవ బహుమతిగా రూ. 25వేలు ఎన్టీఆర్ జిల్లా జట్టుకు, నాలుగవ బహుమతిగా రూ. 15వేలను ప్యాపిలి జట్టుకు, ఐదవ బహుమతిగా రూ. 7.500లను ఐరన్‌బండ బాషా టీంకు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వార మానసిక ఉల్లసం పలు ప్రాంతాల ఆచార వ్యవహారంలు తెలుస్తాయని తెలిపారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ క్రీడలు మనో ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఉత్సవాల్లో అలాంటి క్రీడలు ఏర్పాటు చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బేతాళ బడేసాహెబ్, రామాంజినేయులు, తెలుగుయువత మండల అధ్యక్షుడు ఐరన్‌బండ బాషా, రాంపురం రఫిక్, క్లస్టర్ ఇన్‌చార్జి రంగస్వామినాయుడు, మాజీ సర్పంచ్ రంగముని, అడ్వకేట్ చంద్రశేఖర్, మహల్ రహంతుల్ల, రమణచౌదరి, వెంకటేశ్వర్లు, బాబునాయుడు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎస్ఎంకేవీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక



**మంత్రాలయం, అక్టోబరు 03, ప్రభాతవార్త;** నంద్యాలలో జరిగిన హ్యాండ్‌బాల్ సెలక్షన్‌లో నలుగురు విద్యార్థులు వివిధ విభాగాల్లో అత్యున్నత ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో వీరేంద్ర, ఇందు, అండర్-14 విభాగంలో నవీన్, అనంతలక్ష్మి ఎంపికయ్యారు. పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో హెచ్ఎం రామాంజనేయులు, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీకాంత్, నాగరత్నమ్మ, జగదీష్, అనిత, సంపత్ తదితరులు పాల్గొని పీడీ కవిరాజుని, క్రీడాకారులను అభినందించారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు.

## నాగలదిన్నె విద్యార్థి రాష్ట్ర హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపిక



**నందవరం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** హ్యాండ్ బాల్ జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో నాగలదిన్నె జడ్పీహెచ్ఎస్ విద్యార్థి సత్తాచాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో 9వ తరగతి ఎస్ అర్షద్ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి టోర్నమెంటకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థి అయినా క్రీడలపై ఉన్న మక్కువతో సాధన చేసి జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చాడన్నారు. విద్యార్థికి పాఠశాల పీడీ ఇర్ఫాన్ ఏడాది కాలంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దారని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన అర్షద్‌ను, పీడీ ఇర్ఫాన్‌ను ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు బి జయన్న, ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు. క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అర్షద్ జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన కనకవీడు విద్యాకమిటీ చైర్మన్లు



**నందవరం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో వాయిదాపడిన రెండు పాఠశాల విద్యాకమిటీ చైర మ్మన్ల ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. గ్రామపెద్దల సమన్వయంతో పాఠశాల అభివృద్దే లక్ష్యంగా పోటీలు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలన్న నినాదంతో రమణమూర్తి స్వామి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర మ్మన్‌గా శివరాజు, వైస్ చైర్మన్‌గా హరిబాబు, అలాగే యూపిఎస్ ప్రైమరీ పాఠశాల చైర్మన్‌గా ఆనంద్ బాబు, వైస్ చైర్మన్‌గా బి రాధ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంఈవో గోవిందు తెలిపారు. ఈసందర్భంగా నూతన చైర్మన్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా పాఠశాల అభివృద్ధికి గ్రామాభివృద్ధికి కృషిచేస్తామని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతివిద్యార్థికి చేరేలా చూస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కౌతాళాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి
- వైసీపీ, సీపీఐ, రైతు కూలీ సంఘం నాయకులు



**కౌతాళం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** కౌతాళం మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని వైసీపీ నాయకులు, రైతులు, సీపీఐ రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన సమయంలో చిన్నచూపు చూడటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ ప్రహ్లాద ఆచారి, మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లోనూ కౌతాళం మండలంలోని రైతులు పొలాల్లో పంటలు సాగు చేసేందుకు విత్తనాలు వేసి, వర్షాలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అప్పులు చేసి సాగు చేసిన రైతులు పంటలు దెబ్బతినడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇంతటి పరిస్థితులు ఉన్నప్పటికీ కౌతాళం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం విచారకరమన్నారు. సీపీఐ రైతు కూలీ సంఘం నాయకుడు జగదీష్ మాట్లాడుతూ.. రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సూచించిన మేరకు రైతులు అప్పులు చేసి మరీ పంటల బీమా ప్రీమియం చెల్లించారని, ఇప్పుడు రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదని అన్నారు. వెంటనే కౌతాళం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ మండల కార్యాలయంతో పాటు తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రైతుల పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కౌతాళం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మల్లయ్య, మాబు సాబు, నదిచాగి రామన్న గౌడ్, ఏకాంరెడ్డి, కుంటనహాళ్ శివరాం, బుజ్జి స్వామి, అనిల్ కుమార్, పాల్ దినాకర్, భీమేష్, చక్కర తిక్కయ్య, సమ్మద్, అవతారం, రామకృష్ణ, బెస్త నాగరాజు, బెస్త నారాయణి, శ్రీకాంత్ గౌడ్, గోపాల్ రెడ్డి, వడ్డే రాము, తాయారు వలి తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5 నుంచి ఎఫ్‌ఏ-2 పరీక్షలు

- ఎంఈఓలు సుధారాణి, కబీర్‌సాబ్

**హొళగుంద, అక్టోబరు 03, ప్రభాతవార్త;** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈనెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఎఫ్-2 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ-1 సుధారాణి, ఎంఈఓ-2 కబీర్‌సాబ్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ మరియు గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్-2 (ఎఫ్ఏ-2) సెల్ఫ్ అసెస్‌మెంట్ మోడల్ పేపర్-2 పరీక్షలు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. 5న ఉదయం తెలుగు, మధ్యాహ్నం గణితం, 6న ఉదయం ఇంగ్లిష్, మధ్యాహ్నం పర్యావరణ శాస్త్రం, 7న ఉదయం ఓఎస్ఎస్‌సీ, ఉన్నత ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల తరగతులు 6-10 వరకు 5న ఉదయం తెలుగు గణితం, 6న హిందీ, జనరల్ సైన్స్/ఫిజికల్ సైన్స్, 7న ఇంగ్లిష్, సోషల్ స్టడీస్, 8న బయోలాజికల్ సైన్స్, ఓఎస్ఎస్‌సీ-1, ఓఎస్ఎస్‌సీ-2 పరీక్షలు ఉంటాయన్నారు.

## రచ్చుమర్రిలో పోషణ మహోత్సవాలు

- అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- సూపర్‌వైజర్ వీరగోవిందమ్మ



**మంత్రాలయం, అక్టోబరు 03, ప్రభాతవార్త;** మండలంలోని రచ్చుమర్రి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ వీరగోవిందమ్మ ఆదేశాల మేరకు పోషన మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు శిశువులకు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు అంజినమ్మ, కె.ఈనాక్షి, ఎం.భారతి, కె.నాగవేణి, బి.లావణ్యదేవి, ఆశావర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## 30 ఎకరాల నివాస స్థలానికి ప్రభుత్వ పట్టాలు ఇవ్వాలి

: 800 కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని ప్రజల విజ్ఞప్తి



**సి.బెళగల్, అక్టోబర్ 3ప్రభాత వార్త:** సి.బెళగల్ మండలంలోని చెరువు కింద ప్రాంతంలో సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో 800 ఇళ్లు ఉన్నాయని, అక్కడ నివసిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని స్థానిక ప్రజలు కోరారు. ఈ సమస్యపై అధికారులు శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శైలేశ్వర్, డివిజన్ ఇంజనీర్ సుబ్బారాయుడు, తహసీల్దార్ వెంకటలక్ష్మి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తరుణ్, ఈ పరిశీలనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు నివాస ప్రాంతాన్ని పరిశీలించి భూమి విస్తీర్ణం, ఇళ్ల సంఖ్య, అక్కడి పరిస్థితులపై వివరాలు సేకరించారు. తమకు ఎన్నో ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉన్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ పట్టాలు లభించలేదని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 30 ఎకరాల పరిధిలో నివసిస్తున్న సుమారు 800 కుటుంబాలకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసి, తమ నివాసాలకు చట్టబద్ధమైన హక్కు కల్పించాలని ప్రజలు కోరారు. అధికారులు ప్రజల సమస్యలను పరిశీలించి, సంబంధిత వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల సర్వేయార్ రాజేష్ విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ గౌరి కోడుమూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చరణ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మాజీ ఎంపీటీసీ ధనుజయ రెవిన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## చేపల చెరువులకు పన్నులు రద్దుచేయాలి

-జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బెస్త శ్రీనివాసులు



**కర్నూలు విద్య, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎల్‌నినో కారణంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయని చెరువుల్లో, రిజర్వాయర్లలో నీరు లేక చేపల పెంపకానికి నీటి వనరులు లేక చేపల పెంపకానికి అవకాశం లేకపోవడంతో మత్స్యకారులకు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటూ బ్రతకటానికి వలసలు పోతున్నారని జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బెస్త శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం నగరంలోని జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా కార్యాలయంలో ముఖ్యనేతల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో బెస్త శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో నీరు లేక మత్స్యకారులకు ఉపాధి కరువైందని మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో చెల్లించాల్సిన మత్స్యకార భరోసా రాయలసీమ మత్స్యకారులపై కూటమి ప్రభుత్వం వివక్షచూపి మత్స్యకార భరోసా ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా మత్స్యకార సంఘాలకు చిల్లి గవ్వకూడ విడుదల చేయలేదని మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం వివక్ష చూపుతుందని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా ప్రాథమిక మత్స్యకార స:ఘాల నుండి చేపల పెంపకానికి విధించే పన్నులను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేయాలని మత్స్యకార సంఘాలపై కూటమి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమచూపకుండా మత్స్యకారులను కూటమి ప్రభుత్వం అదుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తెలుగు నాగరాజు, బెస్త కమల, తెలుగు కన్నా, బెస్త విక్రం తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుకు అనువైన గ్రామాల గుర్తింపు

- హొళగుందలో హెచ్ఎంల సమావేశం




**హొళగుంద, అక్టోబరు 03, ప్రభాతవార్త;** మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయడంతో పాటు బడి బయట ఉన్న పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచడం, ప్రతి బాల బాలికలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా శనివారం ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి హెచ్ఎంల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంవీ ఫౌండేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ వలసల కారణంగా విద్యకు దూరమవుతున్న పిల్లలను గుర్తించి, వారి చదువుకు ఆటంకం కలగకుండా సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. మండలంలోని గజ్జహళ్లి, వందవాగిలి, నెరణికి, హెబ్బటం, సులువాయి గ్రామాలను సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలుగా గుర్తించి ఆయా గ్రామాల్లో విద్యకు దూరమవుతున్న పిల్లలకు అవసరమైన విద్యా సదుపాయాలు కల్పించే అంశంపై సమావేశంలో చర్చించారు. నిరంతరం పిల్లల హాజరు పర్యవేక్షణ అత్యంత కీలకమని ఎంవీఎఫ్ గుర్తించి ప్రతినెల ఐదు రోజులకు పైబడి గైర్హాజరైన పిల్లలను గుర్తించి వారిని తిరిగి బడికి తీసుకురావడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎంవీ ఫౌండేషన్ నేషనల్ కన్వీనర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నిరంతర హాజరు, బాలల హక్కుల పరిరక్షణ, వంటి అంశాలకు బడి ప్రాధాన్యతనివ్వాలన్నారు. ప్రతి బిడ్డకు విద్య-బడిబయట పిల్లలు లేని సమాజమే లక్ష్యం అనే నినాదంతో విద్యాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపరస్కృత సమస్యను పరిష్కరించాలి.

: వి బి జీ రాంజీ జేఏసీ సిబ్బంది.



**ఆదోని అక్టోబర్ 3 ప్రభాతవార్త :** అపరస్కృత సమస్యను పరిష్కరించాలనివి బి జీ రాంజీ జేఏసీ జేఏసీ నాయకులు ఏపీడి పద్మావతి ఏపీఓ మధుబాబు టిఏలు తిరుమలేష్ మహేష్లు జిల్లా కలెక్టర్ సిరి కి మరియు పిడి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు వారు మాట్లాడుతూ స్టేట్ జెఎసి పిలుపుమేరకు ఇంత పెద్దలు అందజేశామన్నారు. అదేవిధంగా గత ఏడు సంవత్సరాల నుండి పరిష్కారం కానీ అపరస్కృత సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కారం పక్షంలో ఈనెల 10వ తేదీ తర్వాత భవిష్యత్ కార్యాచరణ పై ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఓ సుధాకర్ లక్ష్మన్న ఆనంద్ మనోహర్ జోహాన్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లో ఎస్‌డీపీఐ సత్తా చాటాలి

- ఎస్‌డీపీఐ ఆలూరు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్




**హొళగుంద, అక్టోబరు 03, ప్రభాతవార్త;** రానున్న స్థానిక ఎన్నికల్లో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) సత్తా చాటాలని ఆలూరు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ అన్నారు. శనివారం ఈబీసీ కాలనీలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌డీపీఐ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ముల్లా ఇర్ఫాన్, రాష్ట్ర కార్యదర్శి సుభాన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యకలాపాలు, ఎన్నికల సన్నద్ధత, మండల స్థాయిలో పార్టీ బలోపేతం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. స్థానిక ఎన్నికల్లో ప్రజా సమస్యలను ప్రధానంగా తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. ఈ సమావేశంలో ఆలూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు కె.సలాం, ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌రెహమాన్, కార్యదర్శి హఫీజ్, కోశాధికారి అల్లాబకాష్, నియోజకవర్గానికి చెందిన ఎస్‌డీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు కల్పించాలి




**పత్తికొండ అక్టోబర్ 3 ప్రభాతవార్త :** కరువు పరిస్థితులు వల్ల వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరకడం లేదని అందుకని కేంద్ర ప్రభుత్వం తక్షణం ఉపాధి హామీ పనులకు రెండు లక్షల కోట్ల కేటాయించి 200 రోజులు పరిధిలో కల్పించి రోజు 700 కూలీ ఇచ్చే విధంగా కరువు వల్ల కరువు పెన్షన్లు గ్రామాల్లో తాగిన సమస్య విద్యార్థులకు ఫీజుల రద్దు తోపాటు మైగ్రేషన్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని తక్షణమే వలసలు నివారించడానికి ఉపాధి హామీ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నబిరసూల్ తాలూకా అధ్యక్షులు వై వెంకట్రామిరెడ్డి ఏ ఐటిసిజిల్లా అధ్యక్షులు ఎన్ కృష్ణయ్య పట్టణ కార్యదర్శిఎన్ రామాంజనేయులు జిల్లా సమితి సభ్యులు నెట్టికంటయ్య తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు ఉరుకుంద మాజీ ఎంపీటీసీ దూలకొండ వీరన్న ఎం కారన్న పట్టణ నాయకులు భాష నాగేంద్ర మాదన్నతదితరులు పాల్గొన్నారు

## రసవత్తరంగా సాగిన విద్యా కమిటీ ఎన్నికలు

- మరో సారి టైగా నిల్చిన వర్కూరు జడ్పీ పాఠశాల ఎన్నిక
- భారీ పోలీసు బందో మధ్య సాగిన ఎన్నికలు



**కోడుమూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** గత నెల 29న జరిగిన విద్యా కమిటీ ఎన్నికలల్లో కొన్ని చోట్ల కోరం లేక పోవడం, మరో చోట అభ్యర్థులకు సమానంగా ఓట్లు రావడంతో ఎన్నికలను వాయిదా వేసిన విషయం తెలిసిందే. వాటికి తిరిగి కూటమి ప్రభుత్వం శనివారం మరో మారు ఎన్నికలను నిర్వహించింది. వీటిలో బాగంగా కోడుమూరు మండలం వర్కూరు కెజిబివి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అమడగుంట్లల్లో మూడు చోట్ల విద్యా కమిటీ ఎన్నికలను నిర్వహించారు. అయితే ఈ ఎన్నికలు అన్ని చోట్ల అసెంబ్లీ ఎన్నికలను తలపించేలా రసవత్తరంగా సాగాయి. మండలంలో అధికార కూటమి పార్టీలకు వైసీపీ పార్టీ గట్టి పోటీ నివ్వడంతో ఎన్నికలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కోడుమూరు సర్కిల్ సి.ఐ తబ్రేజ్, ఎస్.ఐ డి.వై స్వామిలు గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇలా సాగిన ఎన్నికల్లో వర్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విదా ్య కమిటి ఎన్నికలకు అధికార కూటమి పార్టీ నుంచి లక్ష్మీదేవి, వైసీపీ నుంచి రామచంద్రుడులు పోటీ చేశారు. అయితే ఈ స్థానంకు రెండవ సారి జరిగిన ఎన్నికల్లో కూడా మళ్లీ సమానంగా ఓట్లు రావడంతో అందరికీ తీవ్ర ఉత్కంఠతను రేపింది. ఈ విషయంపై ఇరువరి అభ్యర్థులకు తమకు మరో సారి ఎన్నికలు నిర్వహించాలి కానీ తమకు లాటరీ పద్దతిలో ఎన్నికల నిర్వహణకు అంగీకరించమని స్పష్టం చేయడంతో ఈ స్థానంకు మరో సారి ఎన్నికల అధికారులు వాయిదా వేశారు. అదే విధంగా వర్కూరు కె.జీ.బీ.వి పాఠశాలకు జరిగిన ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థి అనురాధ విజయం సాధించింది. అలాగే ముడుములగుర్తి గ్రామంలో జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో వైసీపీ పార్టీ విజయం సాధించింది. అదే విధంగా మండలంలోని అమడగుంట్ల గ్రామంలో అధికార టీడీపీ పార్టీలో నెలకొన్న వర్గ పోరు రాజకీయాల మూలంగా మరో సారి కోరంల్లేక మూడు పాఠశాలల విద్యా కమిటీ ఎన్నికలను వాయిదా వేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

## ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతం



**కొత్తపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** మండలంలో సెప్టెంబర్ 29న జరిగిన మండలంలోని 43 ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు జరిగాయి. అయితే అందులో ఐదు పాఠశాలల్లో వివిధ కారణాల వల్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. వాయిదా పడిన కొక్కెరంచ, కెజీబీవీ, శివపురం, సంగరాజు పల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో శనివారం ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి కె నాగరాజు తెలిపారు. కొత్తపల్లి కేజీబీవీలో ఎన్ పుల్లయ్య, ఎం సాలమ్మ, శివపురం ఎంపీపీఎస్‌లో లింగేశ్వర్‌గౌడ్, నందిని, ఎంపీపీఎస్ స్పెషల్ సింగరాజు పల్లెలో పి రాజు, చంద్రకళ, జడ్పీపాఠశాల శివపురంలో రాముడు, శాంతమ్మలు, కొక్కెరంచ ప్రాథమికోన్నత పాఠశాలలో అచ్చుగట్ట రమణయ్య, కాటేపోగు సావిత్రిలు చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఎను న్నకోబడ్డారని తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**కొత్తపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కొత్తపల్లి తహశీల్దార్ ఉమారాణి పాఠశాల సిబ్బందికి సూచించారు. ఆమె శనివారం మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకాన్ని తనిఖీచేశారు. విద్యార్థులు భోజనం చేస్తుండగా వారి వద్ద వెళ్లి బోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. మెను పాటిస్తున్నారా లేదా అని అరాతీశారు. మెను చార్ట్ పరిశీలించి ఉపాధ్యాయుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. కిచెన్ గోదామంలో బియ్యం, పప్పులు, ఇతర ఆహార నాణ్యతను పరిశీలించారు. అలాగే పాఠశాలలో ఎంత మంది విదా ్యర్థులున్నారని తెలుసుకున్నారు. అనంతరం పరిసరాలు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పట్ల నిర్లక్ష్యం వహించరాదని భోజన సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో విఆర్వో వేణుగోపాల్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# వాయిదా పడిన ఎస్ఎంసీ ఎన్నికలను నిర్వహించేందుకు చర్యలు

**దేవనకొండ, అక్టోబరు 03, ప్రభాతవార్త;** మండలంలోని 9 పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, ఆరు పాఠశాలల్లో పూర్తయ్యాయని ఎంఈఓ ఉస్మాన్‌బాషా తెలిపారు. మిగిలిన 3 పాఠశాలల్లో వాయిదా పడ్డాయన్నారు. పూర్తి చేసిన పాఠశాలలు మాచాపురం, కప్పట్రాళ్ల, నెల్లిబండ, కుంకనూరు, కరిడికొండ, మాదాపురం ఎంపీపీఎస్ పాఠశాలలు కాగా, పెండింగ్‌లో తెర్నేకల్ జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ నల్లచెలిమల, జెడ్పీహెచ్ఎస్ కప్పట్రాళ్ల పాఠశాలల్లో కోరం లేకపోవడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయన్నారు. వాయిదా పడిన ఎస్ఎంసీ ఎన్నికలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

04 page 6_04 page 6.qxd 03-10-2026 PM 11:28 Page 1



# స్థానిక ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు

**: స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి**

**కర్నూలు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కార్యాచరణ ప్రణాళిక, రవాణా, ఎన్నికల సామగ్రి తరలింపు, సమాచార వ్యవస్థ, వెబ్‌కాస్టింగ్ తదితర ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలను సాధారణ, సున్నిత, అత్యంత సున్నిత, సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు ఎస్పీకి సూచించారు. ఎన్నికల విధుల్లో భాగంగా నోడల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారుల నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి ఫైల్ సమర్పించాలని డీఆర్వోను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లు, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ముందుగానే గుర్తించి భద్రతా ప్రమాణాలను పరిశీలించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లకు పటిష్ట భద్రత కల్పించడంతో పాటు, పంపిణీ, స్వీకరణ, కౌంటింగ్ కేంద్రాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు వేర్వేరుగా ఉండేలా చూడాలని అన్నారు. తగిన గాలి ప్రసరణ, వెలుతురు, టేబుళ్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది నియామకానికి అవసరమైన సిబ్బందిని ముందుగానే గుర్తించాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో సిబ్బంది



బాధ్యతలు, ప్రక్రియలు, నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. వీడియోగ్రాఫర్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి బృందాలు, రూట్ అధికారులు, వెబ్ కెమెరాలు, సూక్ష్మ పరిశీలకుల ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, డీఆర్వో సి. వెంకట నారాయణమ్మ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, డీపీఓ భాస్కర్, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, అదనపు మున్సిపల్ కమిషనర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంతో పూర్తిగ విఫలం

**- ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషిచేయండి : మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన**

**బేతంచెర్ల, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందని దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి సమిష్టిగా కృషిచేయాలని మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు 14 వార్డులకు సంబబంధించిన వార్డు ఇంచార్జీలతో పాటు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కూటమి ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలు చేపడతామని హామీల వర్షాలు కురిపించి అధికారంలోకి వచ్చింద న్నారు. ఆ తర్వాత రెండున్నర సంవత్సరాలు గడిచినా ఏ ఒక్కహామీ అమలు చేయలేదన్నారు. ఈవిషయాన్ని ప్రజల్లో తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ



అభ్యర్థులను గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కోరారు. అనంతరం వార్డుల ఇంచార్జీల ఆధ్వర్యంలో కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులను పంపిణి చేయడం జరిగింది. పార్టీకోసం పనిచేసే ప్రతి నాయకుడు, కార్యకర్తకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ప్రమాదవ శాత్తు మరణిస్తే కార్యకర్తలకు రూ.5లక్షల భీమా సౌకర్యం కల్పించనున్నట్లు మాజీ మంత్రి బుగ్గన తెలిపారు. ఈసమావేశంలో మాజీ ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, నగరపంచాయితీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబురెడ్డి, ముర్తుజా వలి, ఖాజా హుశేన్, బిరవోలు నాగేశ్వర్‌రెడ్డి, సిహెచ్ లక్ష్మిరెడ్డి, మురళీకృష్ణ, మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జాకీర్ ఉశేన్, మహిళా కార్యకర్తలు, ఉన్నారు.

## రొమ్ముక్యాన్సర్‌పై అవగాహణతోపాటు ముందస్తు గుర్తింపే కీలకం



**నంద్యాల, అక్టోబరు 3,ప్రభాతవార్తప్రతినిధి :**
రొమ్ము క్యాన్సర్‌పై మహిళల్లో విస్తృత అవగాహణ కల్పించడముతో పాటు వ్యాది ప్రారంభ ధశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందేలా చైతన్యం తీసుకురావడము ప్రతి ఒక్కరిసామాజిక బాధ్యతఅని జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు. రొమ్ము క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహణ పెంపొందించేందుకు శనివారము నంద్యాల పట్టణంలలోని మున్సుపల్ టౌన్ హాల్ నుండి టెక్కె మార్కెట్‌యార్డు వరకు నిర్వహించిన పింక్ మారధాన్ ర్యాలీని నంద్యాల యంపితో కలిసి కలెక్టరు ప్రారంబించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్‌ను ప్రారాంభ దశలోనేగుర్తించేందుకు అదునిక వైద్య సాంకేతికత అందుబాటులో ఉందన్నారు. వ్యాది లోణాలునివారణ చర్యలు ముందస్తు వైద్యపరిక్షల ప్రాదాన్యతపై మహిళలకు విస్తృతంగా అవగాహణ కల్పించాల్సిన అవసరము ఉందని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా అరగ్యోంపై ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. పింక్ క్యాప్‌లు దరించి పెద్ద సంఖ్యలో పాల్గొనడము ద్వారా రొమ్ము క్యాన్సర్‌పై పోరాటానిక తమ సంఘీబావాన్ని చాటారని కలెక్టరు పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణ సామజిక బాద్యత ఐక్యమతకు ప్రతీకగా ఈ కార్యక్రమం నిలిచిందన్నారు. పింక్ మారధాన్‌ను నిర్వహించిన వైద్యులు ఆరోగ్య సిబ్బంది విద్యార్థులు ప్రజలకు కలెక్టరుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దత్తుగా యంపి హాజరై కలెక్టరుకు కృతజ్ఞతలు చెప్పారు.

## క్యాన్సర్ విద్యార్థికి చేయూత

**- రూ.17,700 అందించిన ఎంప్లాయిస్ గ్రూప్**



**మంత్రాలయం, అక్టోబరు 03, ప్రభాతవార్త;**
క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న 15 సంవత్సరాల ఇర్కిచేడుతండా కె.టి.దొడ్డి మండలం గద్వాల్ జిల్లాకు చెందిన రవికుమార్ కుమారుడైన వెంకటేష్‌నాయక్ అనే విద్యార్థికి వైద్య ఖర్చుల నిమిత్తం ఎం.తాండ గ్రామ ప్రజలు, ఎంప్లాయిస్ గ్రూప్ సభ్యులు తమ ఉదారతను చాటుకున్నారు. ఆపదలో ఉన్న విద్యార్థి కుటుంబానికి అండగా నిలిచి రూ.17,700 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆర్థిక చేయూత అందించిన గ్రామస్తులు, ఎంప్లాయిస్ గ్రూప్ సభ్యులను తల్లిదండ్రులు అభినందించారు. కష్టకాలంలో ఉన్న తోటి విద్యార్థికి చేయూతనందించిన ఎం.తండా గ్రామ ప్రజలు, ఎంప్లాయిస్ గ్రూప్ ఆదర్శంగా నిలిచారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపుపై సమావేశం



**పాములపాడు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** రానున్న ఎంపిటిసి ఎన్నికల్లో పాములపాడు మండల పరిధిలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపుపై ఎంపీడీవో చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎస్ఐ తిరుపాలు సమావేశం నిర్వహించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టిసారించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## రోటరీ క్లబ్ సామాజిక సేవల కృషికి కలెక్టర్ ప్రశంసలు

**ఆదోని అక్టోబర్ 3 ప్రభాతవార్త :** సమాజ సేవే లక్ష్యంగా రోటరీ క్లబ్ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలు అభినందనీయమని కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి ప్రశంసించారు. సమాజంలో అవసరమైన వారికి అండగా నిలుస్తూ, ప్రజల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న రోటరీ క్లబ్ సేవలను ఆమె అభినందించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు మేఘనాథ్ రెడ్డి, సెక్రెటరీ వినయ్ లు జిల్లా కలెక్టర్ సిరి చేతుల మీదుగా స్వచ్ఛ ఎన్జీవోస్ అవార్డును శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు మేఘనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న కృషి సమాజ, మహిళ అభివృద్ధికి, విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాలు, వైద్య శిబిరాలు లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సేవలను గుర్తించి అవార్డును ఇవ్వడం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉండటంతో పాటు, ఇతరులను కూడా సామాజిక సేవ వైపు ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు ప్రశాంత్ గాంధీ, భరత్ షా, డాక్టర్ సైఫుల్ల, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అర్థికాభివృద్ధికి బ్యాంకర్లు బాగస్వామ్యం కావాలి

**నంద్యాల,అక్టోబరు 3,ప్రభాతవార్తప్రతినిధి**
జిల్లా స్థూల దేవీయోత్పత్తి '(జిడిపి) ను పెంచడముతో పాటు సమగ్ర అర్థికాబివృద్వికి బ్యాంకర్లు యురుకైన బాగస్వామ్యం అందించాలని కలెక్టరు రాజకుమారి బ్యాంకర్లకు సూచించారు. శనివారము కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాలులో జూన్ త్రైమాసిక 2026=2027 కు సంబదించి డిసిసి డియల్‌అర్‌సి సమావేషము జిల్లా కలెక్టరు అద్యక్షతన నిర్వహించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం పరిశ్రమలుయయస్‌ఎంఈలు మైనింగ్ పర్యాటకము సేవా రంగాల అబివృద్ధికి అవసరమైన రుణాలను సకాలంలో అందించాలని కలెక్టరు సూచించారు. పంట రుణాల మంజూరు రెన్యూవల్లఓ బాద్యత పూర్తయినట్లు బావించికుండా రైతుల అదాయంపెరిగేలా నిల్వ ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ మార్కెటింగ్ మౌళిక వసతులకు రుణాలు అందించాలని అన్నారు. దాన్యంలోతేమ తగ్గించేందుకు డ్రైయర్లతో కూడిన రైస్ మిల్లులు ఉల్లి తదితర పంటల నిల్వకు కోల్డ్‌స్టోరేజిలు గోడౌన్‌లు ఏర్పాటు చేసేందుకు బ్యాంకులు అర్థిక సహకారము అందించాలని సూచించారు. అదిక అదాయాన్నిచ్చే ఉద్యాన పంటలు విలువ అదారిత ఉత్పత్తు తయారీ యూనిట్లను ప్రోత్సహించాలని తెలిపారు. పియంయఫ్‌యంఈ పథకము కింద అర్హత కలిగిన యూనిట్లకు లబించే 35శాతం వరకు సబ్సిడీని సద్వినియోగము చేసుకునేలా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు మార్గదర్శకత్వము అందించాలని అన్నారు. కొత్త అలోచనలతో పరిశ్రమలు స్టార్టప్‌లు స్థాపించేందుకు ముందుకు వచ్చే ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ విద్యావంతులను ప్రోత్సహించాలని అస్తుల పూచీకత్తు వంట అంశాల కారణంగా అరుమలైన యువతకు అనవసతరమైన ఇబ్బందులు కలగకుండా బ్యాంకర్లు రుణసహకారము అందించాలని సూచించారు. గలంలో పియంఈజిపి అమలులో జిల్లా రాష్ట్ర స్థాయిలో 26వ స్థానములో ఉండగా బ్యాంకర్ల సహకారముతో 54యూనిట్లకు అర్థిక సహాయం అందించి రాష్ట్ర స్థాయిలో కలెక్లర్ల సమవేషము ప్రదమ స్థానము సాదించిన విషయాన్ని కలెక్టరు గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న యూనిట్ల ద్వారా స్థానికంగా ఉపాది అదనపు అదాయ అవకాశాలు పెరగుతాయని కలెక్లరు తెలిపారు. జిల్లాలోని పశుపోషకులకు పశుదానా కోనుగోలు పశుపోషణకు రుణాలు అందించిపాల ఉత్పత్తి ని పెంచేలా చర్యలుతీసుకోవాలని ఫామ్ పాండ్లఓ చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని కలెక్టరు సూచించారు. ప్రదానమంత్రి సూర్యఘర్ పథకము ద్వారా



రూఫ్‌టాప్‌సోలార్ వినియోగాన్ని విస్తృతం చేయాలని బ్యాంకులు తమ కార్యాలయాల్లోనూ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలనిసూచించారు. జిల్లా నుండి 68రకాలు ఉత్పత్తులు86 విదేశాలకు ఎగుమతి అవుతునకన నేపద్యములో స్థానిక పరిశ్రమలుఅళ్లగడ్డ రాతిశిల్పాలుసహజ ఉత్పత్తుఉల అరటి నార, వెదురు అదారిత ఉత్పత్తులకు అర్థిక మార్కెటింగ్ సహకారం అందించాలని సూచించారు. వ్యర్థపదార్థాలను విలువైన ఉత్పత్తులుగా మార్చే సర్క్యులర్‌ఎకానమీ కార్యకలాపాలను ప్రోత్సహించాలని కలెక్టరు తెలిపారు. అగ్రి ఇన్‌ఫ్రా సోలార్ ఎనర్జీవిద్య హౌసింగ్ అనే నాలుగు కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లు అదికారులను కలెక్టరు అదేశించారు.రుణ దరఖాస్తుల పరిష్కారంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సకాలంలో మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. సైబర్ మోసాలు అర్థిక అక్షరాస్యతపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహణ కల్పించాలని మిగిలిన అర్థిక అక్షరాస్యత శిబిరాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టరు అదేశించారు.

# రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకు ఘన సన్మానం



**: కమ్యూనిటీ హాల్ కు రూ. 90 లక్షలు ఎంపీ లాడ్స్ ఇచ్చిన ఎంపీ**

**కర్నూలు సీటీ అక్టోబర్ 3 ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య గారి కార్యాలయం లో శనివారం కర్నూలు జిల్లా కురువ సంఘం అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కె. రంగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, బి. వెంకటేశ్వర్లు, కే.టి. ఉరుకుంద, జిల్లా కోశాధికారి కే సీ నాగన్న, అల్లూరు వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు తవుడు శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. కమ్యూనిటీ హాల్ కు రూ. 90 లక్షలు ఎంపీ లాడ్స్ మంజూరు చేయించిన నేపథ్యంలో సంఘం నాయకులు కృష్ణయ్యను కలిసి సన్మానించారు. కమ్యూనిటీ హాల్ కు రూ. 1.50 కోట్లు విలువ చేసే స్థలాన్ని ఇచ్చిన దాత పాల సుంకన్నను కృష్ణయ్య, సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో ఎక్కువ మంది గెలుపునకు కృషి చేయమని సంఘము నాయకులకు సూచించారు, స్థల దాత టి. పాల సుంకన్న ను ఉద్దేశించి మాట్లాడుతూ నీవు స్థలమిచ్చి కమ్యూనిటీ హాల్ మరియు హాస్టల్ నిర్మాణం కోసం కృషి చేసినందుకు మీ సేవలు శాశ్వతం నీ త్యాగానికి జోహార్లు అనే కొనియాడారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ భూమి పూజకు ఎంపీ నీ ఆహ్వానించారు. జిల్లా కురువ సంఘం నాయకులు కె. విజయ్., సురేష్, ఓబులేసు, విద్యార్థి సంఘం నాయకులు కె. జోషి తదితరులు పాల్గొన్నారు.

# బీమా కట్టిన రైతులకు భరోసా ఏదీ?

**: కరువు మండలాల జాబితా సవరించాలి..**
**: రాజీవ్ రెడ్డి డిమాండ్**

**ఎమ్మిగనూరు టౌన్,అక్టోబర్ 03,ప్రభాతవార్త:**
కరువు పరిస్థితులతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి విమర్శించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు రూరల్ మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మిగనూరు పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో సరైన వర్షాలు లేక పంటలు దెబ్బతిని రైతులు పెట్టుబడులు కోల్పోయారని తెలిపారు. రైతులు పంటల బీమా కోసం ప్రీమియం చెల్లించినప్పటికీ, కరువు మండలాల జాబితాలో తమ ప్రాంతాలను చేర్చకపోతే నష్టపరిహారం ఎలా అందుతుందని ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో రైతులు సుమారు రూ.100 కోట్ల మేర పంటల బీమా ప్రీమియం చెల్లించారని ఆయన పేర్కొన్నారు. పంట నష్టపోయిన సమయంలో ప్రభుత్వం, బీమా సంస్థలు రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు రూరల్ మండలాల్లో పంట నష్టాన్ని అధికారులు సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మూడు మండలాలను వెంటనే కరువు మండలాల జాబితాలో చేర్చి రైతులకు పంట నష్టపరిహారం, బీమా పరిహారం, ఇతర ప్రభుత్వ సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి రైతుల సమస్యలపై ప్రభుత్వంతో



మాట్లాడి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని రాజీవ్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొల్ల కేసన్న, మాజీ జడ్పీటీసీ భాస్కర్, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరూపాక్షి రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కౌతాళం లక్ష్మన్న, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు సోమలగూడూరు వెంకటేశ్వర రెడ్డి, మండల పంచాయతీరాజ్ అధ్యక్షులు గంజల్ల మహేష్ రెడ్డి, మల్లికార్జున, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ - ఎంఎల్ఏ



**పగిడ్యాల, అక్టోబరు 3,ప్రభాతవార్త :**
రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాకాలు పంపిణీ చేస్తున్నామనీ ఎంఎల్ఏ గిత్త జయసూర్య అన్నారు.పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో శనివారం మీభూమి -మీహక్కురాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ గిత్త జయసూర్య మాట్లాడుతూ 2023లో రిసర్వేజరిగినప్పుడు ఎన్నోసమస్యలు ఉత్పన్నం కావ డంతోపాటు గతపాలకులు పట్టాదారు పాసుపుస్త కాలపైన వారిపోటోలువేసుకోవడంతో ఈభూమి మాదే అనే పరిస్థితివచ్చినతరుణంలో 2023డిశంబరులో సిఎం చంద్రబాబు నాదు ప్రతిపక్షనేతగాఉన్నప్పుడు టైటిల్‌లీడ్ యాక్టునుఅధికారంలోకి వచ్చిన వెంటనే రద్దుచేస్తామనీ ఎన్నిక మ్యానిప్యాస్టులో పెట్టడం, వచ్చిన వెంటనే మొదటి సంతకంచేసి టైటిల్‌లీడ్ యాక్టును రద్దుచేయడం జరిగిందన్నారు. పెద్దలు సంపాదించిన ఆస్తినిమీభూమి -మీహక్కు కార్యక్రమంలోరాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు ప్రతిగ్రామానికి వెళ్లిరైతులకు ఇస్తున్నామన్నారు. జరిగిన తప్పదాలను సరిచేసేందుకు ఎన్నోసమీక్షలు చేసి రీసర్వేపూర్తిచేసిన గ్రామాల్లోపట్టాదారు పాసుపుస్తకాలు ప్రతినెల 2వతేదీనుండి 9వతేదీవరకు ప్రతి ఎంఎల్ఏ పంపిణీకి శ్రీకారం చుట్టడం జరిగిందనీ, పగిడ్యాల మండలంలో మూర్వకొండ మినహా అన్నిగ్రామాకుల పట్టాదారు పాసుపుస్తకాలురావడంతో పంపిణీ చేమడం జరిగిందన్నారు. లక్ష్మాపురంలో పట్టాభూమి 1670ఎకరాలువుందనీ, ప్రభుత్వంభూమి 700 ఎకరాలు, దేవాలయభూమి 95 ఎకరాలు, వక్కుబోర్డు భూమి 60ఎకరాలు, మొత్తం 2467 ఎకరాలు వుందన్నారు. ఏదైనా సమస్యలు వుంటేతహశీల్దార్, ఆర్డీఓపరిధిలో సమస్యలుపరిష్కారం అవుతుందన్నారు. గతంలో పట్టాదారు పాసుపుస్తకాలు వర్షానికి తడిసిపోయేవనీ తాము అందజేస్తున్న పాసుపుస్తకాలు తడిసిపోయే పరిస్థితిలేదన్నారు. రెవెన్యూకార్యాలయాలచుట్టూ తిరగకుండా మీవద్దకు వచ్చిపట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామనీ, లక్ష్మాపురంలోరూ.67లక్షతో సిసిరోడ్డువేయిస్తున్నామనీ, రూ.60లక్షల సిసిరోడ్లు పూర్తికావడం జరిగిందన్నారు. గ్రామంలో తాగునీరు, డ్రైనేజి సమస్యలు వుంటేతమదృష్టికితెస్తే పరిష్కరిస్తామనీ కూటమి ప్రభుత్వం ప్రజాప్రభుత్వం అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, ఎంపిడిఓసుమిత్రమ్మ,ఎంఈఓ మురళీమోహన్‌రెడ్డి, టిడిపిమండల కన్వీనర్‌మహేశ్వరెడ్డి, టిడిపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, మద్దిలేటిగౌడు, అయ్యన్న,సీఎంషమీన్, భూషిగౌడు, సగినేల రమణ, టిడిపి కార్యకర్తలుఅభిమానులు, రైతులు గ్రామప్రజలు పాల్గొన్నారు.



## బన్ని ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి

**- ఆదోని ఆర్డీఓ అరుణాదేవి**



**హొళగుంద, అక్టోబరు 03, ప్రభాతవార్త;**
రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధగాంచిన దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వరస్వామి దసరా బన్నీ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆదోని ఆర్డీఓ అరుణాదేవి అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని దేవరగట్టును సందర్శించారు. ఎత్తయిన కొండపై వెలిసిన శ్రీ మాల మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ అరుణాదేవి మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి బన్నీ ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 21వ తేదీన అర్ధరాత్రి జరిగే బన్నీ ఉత్సవాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరానున్నారన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఏర్పాట్లపై తహసీల్దార్ లక్ష్మీరాజును ఆర్డీఓ అడిగి తెలుసుకున్నారు. అన్నిశాఖల అధికారుల సమన్వయంతో బన్ని ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వీర నాగప్ప, వీఆర్వో నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ



**పత్తికొండ అక్టోబర్ 3 ప్రభతవార్త :**
మండలంలో పుచ్చకాయల మాడ గ్రామంలో పత్తికొండ శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే కె శ్యామ్ కుమార్ చేతుల మీదుగా రైతులకి సబ్సిడీపై శనగ విత్తనాలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే రైతులు వర్షాభావ పరిస్థితులు ఎక్కువగా ఉన్నందున ఈ సంవత్సరం రైతులకు చూసి ఒకే పంట కాకుండా అన్ని పంటలను ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకుని పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవాలని రైతులకు తెలియజేశారు అలాగే పత్తికొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినందుకు ప్రత్యేకంగా రైతులందరిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలియజేశారు మండలంలోని నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులకు నీళ్లు నింపే విధంగా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకొని అన్ని గ్రామాల చెరువులకు నీళ్లు అందేలా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రియాజ్ శ్రీనాథ్ రైతు సేవ కేంద్రం సిబ్బంది శివప్రసాద్ బత్తిని లోకనాథ్ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామంలోని పెద్దలు శ్రీధర్ రెడ్డి వట్టికుంట పరశురాం బాబ్జి రెడ్డి రైతులు పాల్గొన్నార

## మహానందిలో హైకోర్టు న్యాయమూర్తులు



**మహానంది, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**
మహానందీశ్వరుని సన్నిధిలోని హైకోర్టు న్యాయమూర్తులు, రమేష్, వెంకటేశ్వర్లు దంపతులు పూజలు నిర్వహించారు. శనివారం స్వామివారి దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ముఖమండపం వద్ద ఈవో శ్రీనివాసరెడ్డి, వేదపండితులు రవిశంకర్ అవధాని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అనవాయితీ ప్రకారం కళ్యాణమండపంలో వేదపండితులు వేదాశీర్వవచనం మధ్య శాలువ కప్పి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి, సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పట్టాదారు పాసుపుస్తకాల పంపిణి

**కొత్తపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గువ్వల కుంట్ల గ్రామంలో శనివారం రీసర్వే పూర్తి అయిన అర్హులైన రైతులకు కొత్తపల్లి తహశీల్దార్ ఉమారాణి రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గువ్వలకుంట్ల గ్రామంలో మొత్తం 3100.6 ఎకరాలు విస్తీర్ణం సంబంధించి 172 పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చాయి అందులో 982 పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది బాబు మియ్య, విఆర్వోలు చంద్రశేఖర్, రామసుబ్బయ్య, నాయకులు రామచంద్రారెడ్డి, సహాదేవుడు, రెవిన్యూ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.